క్లుప్తంగా

ఎన్నెస్పీ కాలువను పరిశీలించిన అధికారులు



లక్ష్మీపురంలో ఎన్నెస్పీ ప్రధాన కాలువను పరిశీలిస్తున్న అధికారులు

కల్లూరురూరల్: మండలంలోలని లక్ష్మీపురం వద్ద నాగార్జున సాగర్ ప్రధాన కాలువ కోతకు గురికావడంతో అధికారులు గురువారం పరిశీలించారు. తక్షణమే కోతకు గురైన కట్టభాగాన్ని మరమ్మతులు చేయించాలని వారు నిర్ణయించారు. కోతకు గురైన సాగర్‌కాలువ ప్రాంతాన్ని పరిశీలించిన వారిలో జలవనరుల శాఖ ఈఈ లక్ష్మీనారాయణరెడ్డి, డీఈఈ రత్నాకర్, సూపర్ వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

గ్రామీణ ప్రాంతంలో సేవలు అభినందనీయం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న దృశ్యం

కారేపల్లి: వైద్య విద్యనభ్యసించిన సోదరులిద్దరు పుట్టి పెరిగిన గ్రామీణ ప్రాంతంలో ఆస్పత్రి ఏర్పాటుచేయడం అభినందనీయమని ప్రజావైద్యుడు సామినేని రాఘవులు తెలిపారు.కారేపల్లి మండలం చంద్రుశ్లగూడెంకు చెందిన సోదరులైన డాక్టర్ ఏ.భగత్‌సింగ్, డాక్టర్ ఏ.సుభాష్ చంద్రబోస్ కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన 'అమ్మ'ఆస్పత్రిని వారి తల్లిదండ్రులు అజ్మీరా సామ్య – పద్మతో కలిసి రాఘవులు ప్రారంభించారు. అనంతరం గురుపూజోత్సవం సందర్భంగా తమకు విద్యనేర్పిన రిటైర్డ్ టీచర్ సీహెచ్.వెంకటేశ్వర్లును భగత్‌సింగ్, సుభాష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రాజారాంతో పాటు ముక్కా సీతారాములు, ఏఈ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ



ఖమ్మం వరద బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డ్ గాంధీనగర్‌లోని మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, మరో 20 మంది సహకారంతో గురువారం ఖమ్మంలోని ముంపుకు గురైన వరద బాధితులకు 100 కేజీల బియ్యం, 22 కేజీల కందిపప్పు, బట్టలను విరాళంగా అందించారు. కార్యక్రమంలో నందిగామ సుజాత, నాళ్ల నాగమల్లీశ్వరి, నాగుబండి పద్మ, నాళ్ల నాగేశ్వరరావు, అనుమోలు చంద్రం, రాయల ప్రసాద్‌రావు, విష్ణువర్ధన్‌రావు, జుజ్జూరు రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రేస్ సంస్థ వితరణ..



నిత్యావసరాలు అందజేస్తున్న బిషప్ జాకబ్

కొణిజర్ల: వరదల ఉధృతితో బాధపడుతున్న ఖమ్మం నగర ప్రజలకు అండగా నిలిచేందుకు గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి బిషప్ ఎంఎం జాకబ్ ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ నుంచి గురువారం వరకు వరద బాధిత కుటుంబాలకు భోజనం, అల్పాహారం, చీరలు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సహాయక బృందం పాల్గొన్నారు.

నిత్యావసరాలు, దుస్తుల సేకరణ



లచ్చగూడెంలో నిత్యావసరాలు, దుస్తులను సేకరిస్తున్న గ్రామ యువకులు

చింతకాని: మండలంలోని లచ్చగూడెంలో యువకులు వరద బాధితుల సహాయార్థం గురువారం నిత్యావసరాలు, నగదు, దుస్తులను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరద తాకిడికి ఖమ్మం నగరంలో వేలాది మంది సర్వస్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వరద బాధితులకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలను అందించి వారిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు వినయ్, దామోదర్, సైదులు, వెంకట్రావు, వంశీ, విజయ్, చాణక్య, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లిటౌన్: రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి



మధిర: రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శీలం వెంకటరెడ్డి, విద్యార్థులు

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

ఘనంగా గురుపూజోత్సవం

చిన్నారులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని పలువురు వ్యక్తులు తెలిపారు. మండలంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు రాధాకృష్ణన్ జీవిత చరిత్రను వివరించారు. అనంతరం గరువులను ఘనంగా సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరారూరల్: రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్‌లో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కల్లూరురూరల్: కోరట్లగూడెం స్కూల్‌లో..



వైరాలోని ఠాగూర్ విద్యాసంస్థల్లో..



ఏన్కూరులో..



సత్తుపల్లిరూరల్: ఆర్టీసీ బస్టాండ్‌లో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న డీఎం రాజ్యలక్ష్మి, అధికారులు



కొణిజర్ల: తనికెళ్ల హరిజన వాడ పాఠశాలలో.. రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చిన్నారులు



తల్లాడ హెచ్ఎం ప్రసూనను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పోషకాహారం తప్పనిసరి..

ఘనంగా పోషకాహార మాసోత్సవాలు



కల్లూరురూరల్: పోషకాహారాన్ని అందిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్/వేంసూరు/కల్లూరురూరల్: చిన్నారులకు ఆరు నెలల వరకు తల్లిపాలు, ఏడో నెల నుంచి అదనపు పోషకాహారం తప్పనిసరిగా అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగాజలం, సీడీపీఓ కనకదుర్గ, ఐసీడీఎస్ ఏసీడీపీఓ రత్న తెలిపారు. గురువారం సత్తుపల్లిలోని బేతుపల్లి, వేంసూరులోని భీరపల్లి, కల్లూరులోని జీడీబీపల్లి, వాచ్యానాయక్ తండాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ, సదస్సు నిర్వహించి, పిల్లల బరువు తీసి ప్రాధాన్యతను తల్లులకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రం లబ్ధిదారులకు పోషకాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలల్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భవని, చంద్రుపట్ల సెక్టార్ సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మి, కమల, కాంతమ్మ, నాగేంద్ర, నాగలక్ష్మి, చంద్రకళ, కృష్ణవేణి, రాధా, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



సత్తుపల్లిరూరల్: బేతుపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



వేంసూరు: భీరపల్లిలో ..

ఏఈఓల ద్వారా పంట నష్టం అంచనా



దెబ్బతిన్న పత్తిని పరిశీలిస్తున్న ఏఓ బాలాజీ

కొణిజర్ల: మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగుల వరదకు ముంపుకు గురైన పంట నష్టాల గురించి ఏఈఓలతో పంటనష్టం అంచనా వేయిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి డి.బాలాజీ తెలిపారు. గురువారం మండలంలోని మల్లుపల్లిలో ఏటి వరదలో మునిగిన వరి పైరు. అంజనాపురం, గద్దలగూడెం గ్రామాల్లో పత్తి పంటలను ఆయన ఏఈఓలతో కలిసి పరిశీలించి మాట్లాడారు. చేలల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, వారం వరకు ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేయొద్దన్నారు. ఆయన వెంట ఏఈఓ అఫ్రీన్ ఉన్నారు.

భర్త ఇంటి ఎదుట మహిళ మౌనదీక్ష

ముదిగొండ: న్యాయం చేయాలంటూ భర్త ఇంటి ముందు మహిళ ధర్నాకు దిగిన ఘటన ముదిగొండ మండలం ఖానాపురంలో గురువారం చోటు చేసుకుంది. మండలంలోని సువర్ణాపురానికి చెందిన దివ్యతో ఖానాపురానికి చెందిన వల్లాల శ్రీనుకు ఈ ఏడాది ఫిబ్రవరిలో 12న వివాహం జరిగింది. అయితే, వివాహమైన నాటి నుంచి భర్త తనను సరిగ్గా పట్టించుకోనందున న్యాయం చేయాలంటూ శ్రీను ఇంటి ముందు బైఠాయించింది. అప్పటికే ఆయన కుటుంబీకులు ఇంటికి తాళం వేసి వెళ్లడంతో న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని ఆమె నిరసన కొనసాగిస్తోంది.

మంత్రి తుమ్మల నివాళి



అన్నపూర్ణమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సత్తుపల్లి: సీనియర్ కాంగ్రెస్ నేత చల్లగుళ్ల నర్సింహారావు మాతృమూర్తి చల్లగుళ్ల అన్నపూర్ణమ్మ చిత్రపటానికి రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం నివాళులర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ శ్రద్ధాంజలి ఘటించారు. వారి వెంట రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నల్లమల వెంకటేశ్వరరావు, వినుకొండ కృష్ణ, ఎండీ కమల్‌పాషా, చెన్నారావు, అప్పారావు, రాఘవరావు, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ, రవికుమార్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల శ్రమదానం



నాగులవంచలో రహదారికి మరమ్మతులు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చింతకాని: మండలంలోని నాగులవంచలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం శ్రమదానం చేసి రహదారిని నిర్మించారు. నాగులవంచ గ్రామం నుంచి రైల్వేకాలనీకి వెళ్లే రహదారి బండి రేవు వాగు వరదలకు కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ఆయా గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శ్రమదానం చేసి రహదారికి మరమ్మతులు చేయడంతో.. వాహనదారులు రాకపోకలు సాగించారు. కానీ అధికారులు మాత్రం పట్టిపట్టనట్లు వ్యవహరించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, సిలివేరు సైదులు, పరిటాల యలమంద, కొల్లి బాబు, కోపూరి నవీన్, ముప్పిడి వెంకన్న, కందిమళ్ల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

వేంసూరు: మండలంలోని మర్లపాడుకి చెందిన గండ్ర జానకమ్మ(75)అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. ఆమె కుమారులు గండ్ర వీరారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆమె కళ్లను దానం చేయగా.. లయన్స్‌క్లబ్ ఆఫ్ సత్తుపల్లి ద్వారా నేత్రలు సేకరించారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ

ముదిగొండ: మండలంలోని కమలాపురం, గంధసిరి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో దివ్యాంగులకు రాయితీపై బస్‌పాస్‌లను గురువారం పంపిణీ చేశారు. టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లోని 20మంది దివ్యాంగులకు బస్‌పాస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఆర్టీసీ అధికారులు మెరుగు రవీంద్రనాథ్, బుజంగరావు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల ఆరాధ్య దైవం కొమరయ్య

సత్తుపల్లిరూరల్: సింగరేణి కార్మికుల సమస్యలు, హక్కుల సాధన కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి కొమరయ్య అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. బుధవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో యూనియన్ ఉపాధ్యక్షుడు దారా భీమయ్య అధ్యక్షతన నిర్వహించిన కొమరయ్య 28వ వర్ధంతి సందర్భంగా.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఫిట్ క్యాదర్శి నర్సింహారావు, నిమ్మటూరి రామకృష్ణ, యోబు, కై తన్, వెంకటేశ్వర్లు, సూర్యప్రకాష్, చారి, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, సత్యనారాయణ, అశోక్, రవి, రాజశేఖర్, బద్రు, శ్రీనివాస్, డి.శంకర్, నరేందర్, రామ్మూర్తి, దానియేలు పాల్గొన్నారు.

సైంటిస్ట్ అశ్విని కుటుంబానికి పరామర్శ

కారేపల్లి: ఆకేరు వాగు ఉధృతిలో కొట్టుకపోయి కారేపల్లి మండలం గంగాపురం తండాకు చెందిన సైంటిస్ట్ అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ మృతి చెందగా వారి కుటుంబాన్ని బీజేపీ నాయకుడు తాండ్ర వినోదరావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్విని మృతితో వ్యవసాయం రంగంలో ఎంతో భవిష్యత్ ఉన్న శాస్త్రవేత్తలను కోల్పోయినట్లయిందని పేర్కొన్నారు. అలాగే, మండలంలోని పేరుపల్లిలో బీజేపీ నాయకుడు ధనసరి శ్రీనును కూడా పరామర్శించారు. నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు, శ్యాంరాథోడ్, రవిరాథోడ్, మోహన్, మేకల మల్లేష్ యాదవ్, సుజాత, మాన్‌సింగ్, హతీరాం పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

మధిర: మధిర నియోజకవర్గం నుంచి ఎమ్మార్పీఎస్ తరఫున మొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన గద్దల వెంకటేశ్వర్లు (అక్కులు) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మధిర ఎస్సీకాలనీకి చెందిన ఆయన ఆ తర్వాత బీజేపీలో చేరి మధిర మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా.. బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



వైరా: లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

వైరా/ఏన్కూరు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 55 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించగా.. ఏన్కూరులోని రైతువేదికలో 57మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, 76 మందికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందించారు. అనంతరం స్థానిక గురుకుల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, డార్మెటరీని, విద్యాలయ పరిసరాలను పరిశీలించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి పాఠశాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తామని, వర్షం కారణంగా నష్టపోయిన వారందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైరాలోని తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రంగారావు, రాజశేఖర్, సీతారాములు, అశోక్, ఏన్కూరులోని సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, నాయకులు స్వర్ణ నరేందర్, వేముల కృష్ణప్రసాద్, మేఢ ధర్మారావు, భూక్యా లాలు నాయక్, ఆనందప్రసాద్, వాసిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో జాగ్రత్తలు పాటించండి



మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జ్ ఏఈ జయలక్ష్మి

వేంసూరు: తాగునీటి సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జ్ ఏఈ జయలక్ష్మి అన్నారు. గురువారం వేంసూరులోని మండల కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వర్షాకాలంలో తాగునీటి డబుల్‌డోస్ క్లోరినేషన్ చేయాలని, యఫ్‌టీకే ఫీల్డ్ టెస్ట్ నిర్వహించి స్వచ్ఛమైన నీటిని అందించాలన్నారు. తాగునీటి పైపులైన్ల వద్ద తవ్విన గోతులను పూడ్చడంతో పాటు.. వాటర్ ట్యాంకులు, చేతి పంపుల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలుషిత నీటిని తాగడం వల్ల కలుగే అనార్ధలపై ప్రజకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ ఎదుట ఆందోళన



గార్డులు, నాయకులతో చర్చిస్తున్న ఎస్సై రాజారాం

కారేపల్లి: మండలంలోని ఉసిరికాయలపల్లిలో సోలార్ ప్లాంట్ ఎదుట సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యాన సెక్యూరిటీ గార్డులు గురువారం ఆందోళనకు దిగారు. ప్లాంట్‌లో 40మంది గార్డులకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోగా తొలగించారని ఆరోపించారు. ఈ మేరకు కారేపల్లి ఎస్సై రాజారాం అక్కడకు చేరుకొని మాట్లాడారు. ఆతర్వాత పోలీసుస్టేషన్‌లో అఖిలపక్షం నాయకులతో చర్చించి సింగరేని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్‌తో మాట్లాడి సమస్యను వివరించారు. అనంతరం రెండు రోజుల గడువు అడగడంతో వారు ఆందోళన విరమించారు. వివిధ సంఘాల నాయకులు, కార్మికులు అబ్దుల్ నబీ, షేక్ యాకూబ్ షావలీ, తాళ్లూరి కృష్ణ, గాంధీ, కిషోర్, శ్రీను, వెంకటేశ్వర్లు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ముదిగొండ: వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. గురువారం ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో నిర్వహించిన సీపీఎం మండలస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాతావరణశాఖ ముందుగానే హెచ్చరికలు జారీచేసినా.. జాగ్రత్తలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, బాధితులకు రూ.లక్ష పరిహారం అందించాలన్నారు. ఈ నెల 11నుంచి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు పొన్నం వెంకటేశ్వర్లు, నాయకులు రమేష్, పద్మ, వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి పురుషోత్తం, బాస్కర్‌రావు, భద్రయ్య, కల్యాణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంటలన్నీ వరదపాలు..



వరదలకు కొట్టుకుపోయిన మిరప మొక్కలు

చింతకాని: ప్రతి ఏడాది మిర్చి పంట రైతులకు తీవ్ర కష్టాలను తెచ్చిపెడుతుంది. గతేడాది సాగుచేసిన మిర్చి పంటకు తెగుళ్లు సోకి పంట నాశనమైతే.. ఈ ఏడాది భారీ వర్షాలతో వచ్చిన వరదలు మిర్చి పంటలు తుడుచుకపెట్టుకపోయాయి. మండలంలోని వందనంలోని రైతు అమరవాది బూసిరెడ్డి నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకుని నర్సరీలో మిరప నారును కొనుగోలు చేసి మల్చింగ్, డ్రిప్ విధానంలో మిరప మొక్కలను నాటాడు.

మిర్చి మొక్కలను నాటిన రెండో రోజే భారీ వర్షాలు కురిసి రాత్రికి రాత్రి వచ్చిన వరదలతో నాలుగు ఎకరాల్లో నాటిన మిరప మొక్కలు మల్చింగ్‌తో పాటు డ్రిప్ పైపులు కొట్టుకపోయాయి. అప్పులు చేసి మరీ సాగుచేస్తే.. ఇలా జరిగిందని ఆవేదన వక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

వరిపొలాల్లో ఇసుక మేటలు..



వరిపొలాల్లో వేసిన ఇసుక మేటలు

కల్లూరురూరల్: మండలంలోని పుల్లయ్యబంజరు, లోకవరం, పోచవరం, చంద్రుపట్ల, రఘునాధగూడెం, కల్లూరు, కప్పలబంధం తదితర గ్రామాల్లో సుమారు 63 ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయి. వరి పొలాల్లో వీటిని తొలగించటం రైతులకు ఆర్థికంగా మరింత భారం కానున్నది. ఇసుక మేటలు వేసిన వరి పంటలను తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

మళ్లీ వర్షం.. పొంగి ప్రవహిస్తున్న వాగులు



బిల్లుపాడు-రామచంద్రాపురం గ్రామాల మధ్య వాగు లోలెవల్ బ్రిడ్జిపై నుంచి వెళ్తున్న వదరనీరు



నిండుకుండలా తల్లాడ ఎదుళ్ల చెరువు

తల్లాడ: మండలంలో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు వర్షం కురియడంతో బిల్లుపాడు వాగు, కల్లూరు వాగు ఉధృతంగా ప్రవహించింది. బ్రిడ్జిపై నుంచి వరదనీరు పోటెత్తడంతో రామచంద్రాపురం–బిల్లుపాడు, వెంగన్నపేట–మిట్టపల్లి గ్రామాల మధ్య ఉన్న కల్లూరువాగు వంతెన వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. అదే విధంగా మిట్టపల్లి వద్ద గంగదేవిపాడు వాగు, పినపాక వాగు, కుర్నవల్లి వాగు పొంగి ప్రవహించాయి. పత్తి, వరి, మిర్చి పైర్లలో కూడా వరద నీరు నిలిచిపోయింది.

రామచంద్రాపురం–బిల్లు